



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టిజి.భరత్

జిజిహెచ్‌లో రోగులకు మెరుగైన వైద్యం

- ఆస్పత్రి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి : మంత్రి టిజి.భరత్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్


కర్నూలు సర్వజన ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం తో పాటు, సౌకర్యాలు కూడా కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టిజి.భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎంపి బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఇతర కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో రోగులకందించే అన్ని సేవలు ఆన్‌లైన్ అయ్యే విధంగా కంప్యూటరైజ్ చేయాలని మంత్రి ఆదేశించారు.. ఆస్పత్రిలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఎపిఎంసిడిసి అధికారులను ఆదేశించారు. అత్యవసర విభాగాలకు సంబంధించిన నిర్వహణ పనులన్నీ కాంప్రహెన్సివ్ మెయింటినెన్స్ కాంట్రాక్ట్ (సిఎంసి) కింద ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో 24 గంటలు పవర్ ఉండేలా, కరెంట్ పోయిన వెంటనే కరెంట్ వచ్చే విధంగా ఆటోమేటిక్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తరచూ ఆసుపత్రిని సందర్శించి, రోగుల వైద్య సౌకర్యాలు, వసతుల కల్పన పై దృష్టి పెట్టి, వైద్యాధికారులకు తగిన సూచనలు చేయాలని మంత్రి సూచించారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ నర్సింగ్ స్టాఫ్, పారా మెడికల్ సిబ్బంది, ఇతర వైద్యుల పోస్టులను వేగవంతంగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. సెప్టెంబర్ లోపు ఆసుపత్రిలో వైద్య సేవలన్నీ ఆన్‌లైన్ కావాలన్నారు. సిటీ స్కాన్, ఎమ్మారై స్కాన్ నిర్వహణకు సంబంధించి ఔట్ సోర్సింగ్ లో పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి సూపరిండెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులు కమిటీ గా ఏర్పడి ఆస్పత్రి గేటు ఏర్పాటు, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. స్ట్రెచర్ బాయ్స్, ఆస్పత్రిలో మ్యాన్ పవర్ నియామకానికి తగిన చర్యలు తీసుకోవాలని డిఎంఇని కోరారు.. ఆసుపత్రిలో విశ్రాంతి సదన్ ఏర్పాటుకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ముందుకు వచ్చిందని, సి ఎస్ ఆర్ నిధులతో దీనిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఆసుపత్రికి అంబులెన్స్ ఇస్తానని, ఈ ఐదు సంవత్సరాలు ఆసుపత్రి అభివృద్ధి కి వీలైనంత సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించిన బయో మెడికల్ వేస్ట్ ఎప్పటికప్పుడు తరలించి అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆస్పత్రిలో శానిటేషన్ బాగా చేయాలని, లేకపోతే రోగాలు తిరగబెట్టే అవకాశం ఉందని తెలిపారు. సెక్యూరిటీ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ఆసుపత్రి లో ప్రతి వార్డు లో శానిటేషన్ బాగా లేదని, పరిశుభ్రంగా ఉండే చర్యలు తీసుకోవాలని సూచించారు. సెక్యూరిటీ సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. అడిషనల్ డిఎంఇ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నియామకానికి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.. సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నామినేటెడ్ కమిటీ మెంబర్లు బైసాని పద్మజ, రంగనాథ్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, సాయి ప్రదీప్, బోయ రామాంజనేయులు, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ పాల్గొన్నారు.




సమావేశానికి హాజరయిన అధికారులు

అంబేద్కర్ స్ఫూర్తితో ఉన్నతంగా ఎదగాలి

- కలెక్టర్ రంజిత్ బాషా - జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



వెల్దుర్తిలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా



కర్నూలులో నివాళులర్పిస్తున్న మంత్రి భరత్, కలెక్టర్ రంజిత్ బాషా, కర్నూలు ఎంపీ నాగరాజు

ప్రజాశక్తి - వెల్దుర్తి

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులకు సూచించారు. సోమవారం జిల్లావ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తిలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అంబేద్కర్ పాఠశాలలో చదివే రోజుల్లోనే సామాజిక వివక్షను ఎదుర్కొన్నారని, ఆయన చిన్నతనంలో కష్టాలను అధిగమిస్తూ, విద్యను అభ్యసించే సమయంలో ఎదుర్కొన్న పరిస్థితుల వల్ల ప్రశ్నించే దృక్పథాన్ని అలవాటు చేసుకున్నారని తెలిపారు. భారతదేశ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేశారని చెప్పారు. ప్రతి మతానికీ ఒక పవిత్ర గ్రంథం ఉంటుందని, భారతీయులందరికీ పవిత్రమైన గ్రంథం రాజ్యాంగమని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ కష్టపడి మనకు అందించారని చెప్పారు. తాను అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని కాల్వబుగ్గ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చామని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతి ప్రదానం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వంట సామగ్రిని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహానికి అందజేశారు. తొలుత హాస్టల్ విద్యార్థులు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఇద్దరు పూర్వపు విద్యార్థులను కలెక్టర్ సన్మానించారు. పూర్వ విద్యార్థి అనంతపురం రూరల్ సిఐ శేఖర్, స్టేట్ బ్యాంక్ ఉద్యోగి ప్రతాప్‌ను కలెక్టర్ సన్మానించారు. సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మి దేవి, ఎఎస్‌డబ్ల్యు లీలావతి, ఆర్‌డిఒ సందీప్ కుమార్, వెల్దుర్తి జడ్‌పిటిసి సుంకన్న, తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంఇఒ రమేష్ పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు అందేలా కృషి : మంత్రి భరత్

కర్నూలు కలెక్టరేట్ : సమాజంలో ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ ఫలాలు అందేలా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్ తెలిపారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా కర్నూలులోని పాత బస్టాండ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంత్రి టిజి.భరత్‌తో పాటు కలెక్టర్ పి.రంజిత్ బాష, ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ జేమ్స్‌తో పాటు పలువురు దళిత, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడారు. దళితుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

రిజర్వేషన్లు అమలు చేయాలి : ఐద్వా, శ్రామిక మహిళా సంఘం

కర్నూలు కార్పొరేషన్ : చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు హింస తగ్గించాలని శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి.నిర్మల కోరారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐద్వా, శ్రామిక మహిళా సంఘం ఆధ్వర్యంలో పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి, అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు మాట్లాడారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చాక భారత రాజ్యాంగ స్వరూపాన్ని, భారత రాజ్యాంగంలో మహిళలకు పొందుపరచిన హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఐద్వా ఓల్డ్ సిటీ అధ్యక్షులు బి.పద్మ, నాయకులు విజయ లక్ష్మి, వేనమ్మ, న్యూ సిటీ ఐద్వా నాయకులు సావిత్రి పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమం : కెవిపిఎస్

ఆకలి, అంటరానితనం, ఆర్థిక అసమానతలు, దోపిడీ లేని సమాజం కోరుకున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో వాటి నిర్మూలనకు మరింత ఐక్యంగా ఉద్యమిద్దామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్‌బాబు కోరారు. నగరంలోని గిరిప్రసాద్ నగర్‌లో అన్వర్ బాష, ఎస్.నసీమాల ఆధ్వర్యంలో నడుస్తున్న కెవిపిఎస్ ఉచిత అల్పాహార పంపిణీ కేంద్రం వద్ద డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎన్.చక్రపాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆనంద్ బాబు, జిల్లా నాయకులు జి.మునిస్వామి, ఆర్.కృష్ణ, రవి మాట్లాడారు. కెవిపిఎస్ నాయకులు శ్యామల, రామకృష్ణ, మరో 30 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు



సంఘీభావం తెలుపుతున్న కెవిపిఎస్ నాయకులు

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి-పత్తికొండ

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతిచెందిన సంఘటన పత్తికొండ మండలంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన అడవి లక్ష్మన్న (55) రోజు మాదిరిగానే ఉపాధి పనికి వెళ్లారు. లక్ష్మన్న ఎండలో ఉపాధి పనులను ముగించుకొని ఇంటికి వచ్చారు. లక్ష్మన్నకు ఎండ తీవ్రత కళ్ళు తిరగడం, నీరసం రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆస్పత్రికి తరలించే లోపు చనిపోయారని వైద్యులు చెప్పారు. లక్ష్మన్నకు భార్య ,కోడలు ఉన్నారు. ఎపిఒ సాయిని వివరణ కోరగా లక్ష్మన్న కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయంను అందజేస్తామన్నారు.

లక్ష్మన్న కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి: సిపిఎం

లక్ష్మన్న కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని సిపిఎం పత్తికొండ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోజురోజుకు ఎండ తీవ్రతతో ఉపాధి కూలీలు అల్లాడుతున్నారు. ఉపాధి కూలీల పని ప్రదేశాలలో టెంట్లు, మజ్జిగ ,నీరు అందజేయాలని పలుమార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదన్నారు. ఉపాధి కూలీల మృతులకు ప్రభుత్వమేకారణమని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

వక్ఫ్ చట్ట సవరణ రద్దు చేయాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సేవ్ వక్ఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుడంఖాన్ మసీద్ దగ్గర నుండి నాయకులు బ్యానర్ పట్టుకొని ప్రదర్శన చేశారు. వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ అంబేద్కర్‌కు వినతి పత్రం ఇచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి, ఎం.రాజశేఖర్, జమాతే ఇస్లామే యే హింద్ జిల్లా నాయకులు మునిర్ అహ్మద్, ఇస్మాయిల్, మాలా మహానాడు రాయలసీమ అధ్యక్షులు, కేదార్నాథ్, ఆవాజ్ కమిటీ నగర అధ్యక్ష కార్యదర్శులు పి ఇక్బాల్ హుస్సేన్, ఎస్ఎండి.షరీఫ్, ఎస్‌డిపిఐ నాయకులు జహంగీర్, మోసిన్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.అంజిబాబు, సిఐటియు నగర కార్యదర్శి, విజయ్, డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు హుస్సేన్, సిపిఎం నాయకులు అబ్దుల్ దేశాయి, ఫెడరేషన్ ఆఫ్ ముస్లిం అసోసియేషన్ నాయకులు ఎంఏ .హమీద్ తదితరులు మాట్లాడారు. తక్షణమే వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోవు కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు చేస్తామని నాయకులు హెచ్చరించారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు






కెజిబివి విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాష

కెజిబివి విద్యార్థులకు కలెక్టర్ అభినందన

కెజిబివి విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కెజిబివి విద్యార్థినిలను సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష ప్రత్యేకంగా అభినందించారు. పంచలింగాల కెజిబివికి చెందిన టి.మానస 992 మార్కులు, గూడూరుకు చెందిన యు. సునిత 983 మార్కులు, ఓర్వకల్ కెజిబివికి చెందిన బి.హరీత 913 మార్కులు సాధించారు. సన్‌రైజ్ అవార్డులో కూడా ఈ విద్యార్థినిలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో డిఇఒ ఎస్ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాలి అర్పిస్తున్న ఎపిఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర , తదితరులు

సమానత్వం కోసం పోరాడిన అంబేద్కర్

ఎపిఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర

ప్రజాశక్తి-మద్దికేర

సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు అంబేద్కర్ అని ఎపిఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర తెలిపారు. మద్దికేర గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలుమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంటరానితనాన్ని అసహ్యించుకుని అస్పృశ్యత అనే రాక్షసత్వాన్ని పోగొట్టి సామాజిక సమానత్వాన్ని కోరిన మహనీయుడని కొనియాడారు. ఎం. అగ్రహారంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు బందెల ఆనంద్ కుమార్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆయన జీవితాంతం సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఆయన ఆశయాలను ఆచరించడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళని అన్నారు. పెరవలిలో పత్తికొండ సిఐ పులి శేఖర్ గౌడ్, పశువుల డాక్టర్ కృష్ణ నాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎస్‌సి నాయకులు, అంబేద్కరిస్తులు పాల్గొన్నారు.



అగ్రహారంలో కేక్‌కట్ చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు

మంత్రి టి.జి భరత్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్: ఎద ప్రజలకు మంచి చేయాలన్నది దివంగత డాక్టర్ ఇస్మాయిల్ ఆలోచనా విధానమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. డాక్టర్ ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా కొత్తపేటలోని ఆయన సమాధి వద్ద మంత్రి టిజి భరత్ నివాళు లర్పించారు. మంత్రి మాట్లాడుతూ రూ.2కే వైద్యం చేస్తూ పేదల డాక్టర్‌గా ఆయన పేరు పొందారన్నారు. దేశ వ్యాప్తంగా డాక్టర్ ఇస్మాయిల్‌కు మంచి పేరు ఉందన్నారు. అందుకే ఆయన పేరు చిరస్థాయిలో నిలిచిపోయేలా నగరంలోని గరీబ్ నగర్‌కు డాక్టర్ ఇస్మాయిల్ పేరు పెట్టేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు సేవ చేయాలన్న ఆయన ఆలోచనా విధానం అందరికీ స్ఫూర్తి అవ్వాలన్నారు. తన తండ్రి టిజి వెంకటేష్‌కు డాక్టర్ ఇస్మాయిల్‌తో ఎంతో మంచి అనుబంధం ఉందన్నారు. ఎవ్వరిని అడిగినా వీరిద్దరినీ రామ్, రహీమ్ అని పిలిచేవారని మంత్రి టిజి భరత్ చెప్పారు. ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



డాక్టర్ ఇస్మాయిల్ సమాది వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి భరత్



ఎస్‌సి మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

అంబేద్కర్ కృషి వల్లే పేదలకు రాజ్యాంగ ఫలాలు

ఎస్‌సి మహిళలకు చీరలు పంపిణీ చేసిన డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశంలో బడుగు బలహీన వర్గాలు,ఎస్‌సిలకు రాజ్యాంగ ఫలాలు, ప్రయోజనాలు పొందుతున్నారని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు గాయత్రీ ఎస్టేట్‌లోని గురుదత్త పాలీ క్లినిక్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన నిరుపేద ఎస్‌సి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహనీయుడిని స్మరించుకోవడం తన పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నారని చెప్పారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని, ప్రతికూల పరిస్థితులను సైతం గుండె ధైర్యంతో ఎదుర్కొని ఉన్నత స్థాయికి చేరుకున్నారని వివరించారు. రోజుకు 18 గంటలు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక రుగ్మతలపై జీవితకాలం పోరాడారని చెప్పారు. బడుగు బలహీన వర్గాలతో పాటు ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేశారని వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించిన రాజ్యాంగం ఇప్పటికీ ప్రపంచ దేశాలకు ఆదర్శమన్నారు. నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

పీడితవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

బి తాండ్రపాడు సర్పంచి జయన్న

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్ : పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కోడుమూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు, బి తాండ్రపాడు సర్పంచి ఆకేపోగు జయన్న అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయన గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి గ్రామ ప్రజలతో కలిసి నివాళు లర్పించారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అసమాన ప్రతిభ కలిగిన మహోన్నత వ్యక్తి అని సీనియర్ న్యాయవాది వై. జయరాజు అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ముద్రించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రత్యేక అనుబంధాన్ని సీనియర్ న్యాయవాది వై. జయరాజు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ అందరికీ ఆమోదయోగ్యమైన భారత రాజ్యాంగాన్ని రాయగలిగిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అందుకే ఆయనను భారతరత్న అయ్యారన్నారు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని కూడా ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంపై ప్రమాణం చేసి పరిపాలన చేస్తున్న మోడీ, అమిత్ షాలు మత విద్వేషాలను రెచ్చగొడుతూ పాలిస్తున్నారన్నారు. భారత దేశం ఇలాంటి మత ప్రసక్తి లేని లౌకిక రాజ్యంలో మతాల మధ్యన చిచ్చు పెట్టే విధంగా చట్టాలు చేస్తూ దేశాన్ని ఏలుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.హరినాథ్ చౌదరి, జిల్లా కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది ఓంకార్, ఐలు రాష్ట్ర అధ్యక్షులు కె. కుమార్, న్యాయవాదులు బి.చంద్రుడు, రవికాంత్ ప్రసాద్, ఎ.మాదన్న, యనమల. శ్రీనివాసులు, ప్రజాశక్తి ఎడివిటీ జిల్లా ఇన్చార్జి ఎం.రాజు, సీనియర్ విలేకరి పి.యూసఫ్ ఖాన్ ప్రజాశక్తి సిబ్బంది ఈడిగ ఎలా గౌడ్, మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. 134 జయంతి కర్నూలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు.



ప్రజాశక్తి ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న వై.జయరాజు, తదితరులు

న్యాయవాది జయరాజుకు పలువురి శుభాకాంక్షలు

హైకోర్టు సీనియర్ న్యాయవాది జయరాజు 65వ జన్మదినం పురస్కరించుకొని పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.హరినాథ్ చౌదరి, జిల్లా కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది ఓంకార్, ఐలు రాష్ట్ర అధ్యక్షులు కె. కుమార్, న్యాయవాదులు బి. చంద్రుడు, రవికాంత్ ప్రసాద్, ఎ. మాదన్న, యనమల. శ్రీనివాసులు, ప్రజాశక్తి డివిజన్ ఇన్‌చార్జి ఎం. రాజు, సీనియర్ విలేకరి పి. యూసఫ్ ఖాన్ ప్రజాశక్తి సిబ్బంది ఈడిగ ఎలా గౌడ్, మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రత్యేక అనుబంధం ఆవిష్కరణ

డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేకంగా ముద్రించిన ప్రత్యేక అనుబందాన్ని సైకియాట్రిస్ట్ డాక్టర్ కంచర్ల హరిప్రసాద్ ఆవిష్కరించారు.



ప్రజాశక్తి ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ సి.హరిప్రసాద్

ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుం బాలకు సుమారు రూ.17,77,138 చెక్కులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పంపిణీ చేశారు. కుమ్మరి సోమన్న రూ 30,300, శివాంజనేయులు కనీకే రూ 25,655, చాకలి నాగేశ్వరీ రూ 75,901, వడుగండ్ల అశోక్ కుమార్ రెడ్డి రూ 1,53,930, హనుమంతచార్యులు రూ 99,750, గొల్ల గోకారి 2,75,957, తిన్నేటి చంద్రకళా రూ 1,18,000, పెద్దింటి సాహెబ్ బాష రూ 1,0,0711, షేక్ మహబూబ్ బాష రూ 20595, దూదేకుల ఖదీర్ రూ 45884, పసలాడి చంద్ర కల రూ 30028, తాపేట శ్యామలమ్మ రూ 20250, జారెడ్డి పురుషోత్తం రెడ్డి (డెత్) రూ 3,50,000, పింజరి ఆలీ పీరా రూ 66745, రమేష్ (డెత్) రూ 4,00,000, ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ 17,77,138 వచ్చాయని, లబ్ధిదారులకు అందజేశమని తెలిపారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న గౌరుచరితరెడ్డి

తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు

- ఇఒఆర్‌డి సందీప్



మాట్లాడుతున్న ఇఒఆర్‌డి సందీప్

ప్రజాశక్తి - నందవరం

గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఇఒఆర్‌డి సందీప్ కోరారు. సోమవారం నందవరం పంచాయతీ కార్యాలయంలో వైసిపి నాయకులు శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇఒఆర్‌డి సందీప్ హాజరయ్యారు. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. తాగునీటి సమస్యలు రాకుండా, గ్రామం పరిశుభ్రంగా ఉండేలా పని చేయాలని సూచించారు. పగటిపూట విద్యుద్దీపాలు వెలగకుండా చూడాలని తెలిపారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పనితీరు మెరుగుపరుచుకోవాలని, ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని సూచించారు. గతేడాది జరిగిన ఆడిట్ నివేదికలపై చర్చించారు. సర్పంచి తోట సావిత్రమ్మ, జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శులు విజయలక్ష్మి, శ్రీనివాసులు, గోవర్ధనమ్మ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలని అడిగితే తప్పా

- కో ఆప్షన్ సభ్యులు, ఆలూరు మైనారిటీ సంఘం అధ్యక్షులు సర్వర్ ఖాన్

ప్రజాశక్తి - చిప్పగిరి



మాట్లాడుతున్న సర్వర్ ఖాన్, వైసిపి నాయకులు

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగితే తప్పా.. నేరమా అని కోఆప్షన్ సభ్యులు, ఆలూరు మైనారిటీ సంఘం అధ్యక్షులు సర్వర్ ఖాన్ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిపై మండిపడ్డారు. సోమవారం చిప్పగిరిలోని కోఆప్షన్ సభ్యులు సర్వర్ ఖాన్ స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలో తాగు, సాగునీరు లేక అనేక సమస్యలతో ప్రజలు వెనుకబడిపోయారని తెలిపారు. ఆ సమస్యలను జిల్లా సర్వసభ్య సమావేశంలో తెలియజేయడానికి తమ ఎమ్మెల్యే విరుపాక్షి వెళ్లి మాట్లాడితే ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అడ్డగించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. టిడిపి నాయకుల మాదిరి కల్లబొల్లి హామీలిచ్చి, మాయమాటలతో ప్రజలను మోసగించడం తమ అధినేతకు చేతకాదన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి హుందాతనంగా మాట్లాడడం నేర్చుకోవాలని, చౌకబారు మాటలు మాట్లాడితే తమకు కూడా మాట్లాడడం వస్తుందని హెచ్చరించారు. అనవసరంగా ఏదేదో మాట్లాడడం మంచిది కాదన్నారు. సూపర్ సిక్స్ హామీలు వదిలేసి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఆదోని, ఆలూరు రెండు నియోజకవర్గాలూ అభివృద్ధిలో వెనుకబడిపోయాయని, అభివృద్ధిలో పోటీ పడేలా చేయాలి గానీ ఇలా మాట్లాడి అనవసరంగా రెచ్చగొడితే మాత్రం అంతకంతకు సమాధానం చెబుతామన్నారు. మాబు, సత్తార్, షబ్బీర్ పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకలో వైసిపి నేత ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని తుంగభద్ర గ్రామంలోని రాఘవేంద్రస్వామి మఠంలో జరిగిన నిశ్చితార్థ వేడుకలకు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం వైసిపి నాయకులు, టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు వై.సీతారామిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి (పిఎ) పైపాటి గురురాజు వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొని గురురాజు, పుష్పలత దంపతుల కుమార్తె పావని, మంజునాథను ఆశీర్వదించారు. జిల్లా కార్యదర్శి పి.మురళీ మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ భీమారెడ్డి, మండల నాయకులు కృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, తిప్పే రుద్రస్వామి పాల్గొన్నారు.




వేడుకల్లో పాల్గొన్న ప్రదీప్ రెడ్డి

నిర్మలకు అభినందనల వెల్లువ

- జిల్లాలో బాలిక గ్రూపు టాపర్‌గా నిర్మల
- బైపిసిలో 1000కి 966 మార్కులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దహరివాణం గ్రామానికి చెందిన శీనప్ప, హనుమంతమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు. నిర్మల ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపిసిలో 966/1000 మార్కులతో జిల్లాలో బాలిక గ్రూపు టాపర్‌గా నిలిచారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచి రాము అధ్యక్షతన మాజీ సర్పంచి ఆదినారాయణ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు మెడికల్ నాగరాజు, హనుమంతప్ప, బిపి.వీరేష్, కుప్పలదొడ్డి గర్జప్ప, ఉప సర్పంచి మల్లికార్జున రెడ్డి, బిపి.బలరాంలు విద్యార్థి నిర్మలను అభినందించారు. ముందుగా శాలువాతో సన్మానించారు. అనంతరం వైసిపి సీనియర్ నాయకులు మెడికల్ నాగరాజు, కుప్పలదొడ్డి గర్జప్ప, బిపి.వీరేష్ మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన 'గడపగడపకు' కార్యక్రమం ఓ విద్యార్థి జీవితం మలుపు తిప్పిందని కొనియాడారు. గ్రామానికి చెందిన శీనప్ప, హనుమంతమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలని, వ్యవసాయ పనులు చేసుకుంటూ ముగ్గురు కుమార్తెలకు పెళ్లిళ్లు చేశారని తెలిపారు. చిన్న కుమార్తె నిర్మల 2021-22లో పెద్దహరివాణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో 537 మార్కులతో ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తల్లిదండ్రులు అంతటితో చదువు మాన్పించారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన 'గడపగడపకు మన ప్రభుత్వం'లో భాగంగా అప్పటి ఆదోని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి పెద్దహరివాణంలో పర్యటించారని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుంటుండగా నిర్మల విషయం తెలుసుకున్నారని అన్నారు. 'నాకు బాగా చదువుకోవాలని ఉంది' అని బాలిక నిర్మల చెప్పగా ఆయన ప్రోత్సాహంతో అప్పటి ఎంపిడిఒ గీతావాణి, అప్పటి ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి, అప్పటి తహశీల్దార్ వెంకటలక్ష్మి ఆర్థిక సహాయంతో చదువును కొనసాగించేందుకు సహకారమందించారని తెలిపారు. ప్రధాన పత్రికలు ఈ వార్తను ప్రచురించగా అప్పటి కలెక్టర్ జి.సృజన స్పందించి కలెక్టర్ కార్యాలయానికి పిలిపించి మరీ ఆర్థిక ప్రోత్సాహంతో పాటు అప్పటి ఎంఇఒ శివరాములు, ప్రస్తుత ఎంఇఒ-2 శ్రీనివాసులు, సిఆర్‌పి హుస్సేనప్పను ఆదేశిస్తూ వెంటనే కెజిబివిలో సీటును కేటాయించి విద్యకు ప్రోత్సహించాలని ఆదేశించారని చెప్పారు. ఆస్పరి కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ బైపిసిలో చేర్పించారని, మొదటి సంవత్సరం ఫలితాల్లో బాలిక 440కి 420 మార్కులు, తాజాగా విడుదలైన ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 1000కి 966 మార్కులు సాధించి, జిల్లాలో గ్రూపు టాపర్‌గా నిలిచారని తెలిపారు. జిల్లాలో 26 కస్తూర్బా పాఠశాలలు ఉండగా బైపిసి గ్రూపు ఆస్పరి సహా 8 పాఠశాలల్లో ఉంది. చక్కటి ఫలితాలతో నిర్మల బాలికలకు ఆదర్శంగా నిలిచినట్లు గ్రామస్తులు అభినందించారు. అనంతరం నిర్మల మాట్లాడుతూ... ఐపిఎస్ కావడమే తన లక్ష్యమని, అందుకు అప్పటి కలెక్టర్ సృజన, అప్పటి ఎంపిడిఒ గీతావాణి, అప్పటి ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి, అప్పటి తహశీల్దార్ వెంకటలక్ష్మి ఆర్థిక సహాయంతో పాటు అన్ని రకాలుగా సహకారం అందించిన అప్పటి ఎంఇఒ శివరాములు, ప్రస్తుతం ఎంఇఒ-2 శ్రీనివాసులు, సిఆర్‌పి హుస్సేనప్ప, గ్రామస్తుల సహకారం మరువలేదని చెప్పారు. త్వరలో అధికారులను కలుస్తానని తెలిపారు. బంగ్ర సిద్దప్ప, పంచాయతీ ఎంకప్ప, పరమేష్, మీసేవ నాగరాజు, ప్రసాద్, కృష్ణ పాల్గొన్నారు. ఆయన ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం 'మనబడి' మాస పత్రికకు మొదటి పేజీగా నిర్మల బుక్స్ పట్టుకొని 'బాలిక వధువును కాను. చదువును' అని ప్రచురించింది. విద్యాశాఖ ప్రారంభించే ప్రతి కార్యక్రమంలోనూ నిర్మలను ఫొటోను ఉపయోగించేవారు.



నిర్మలను అభినందిస్తున్న గ్రామస్తులు



నిర్మలకు ప్రోత్సాహం అందిస్తున్న అధికారులు (ఫైల్)



అభినందిస్తున్న అప్పటి కలెక్టర్ సృజన

వైభవంగా పార్వతి, పరమేశ్వరుల కల్యాణం

- చిన్న హోతూరు గ్రామమంతా గులాబీ మయం

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో శ్రీసిద్ధ రామేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పార్వతి, పరమేశ్వరుల కల్యాణోత్సవం వైభవంగా సాగింది. ఈ కల్యాణోత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాక కర్ణాటక, హైదరాబాద్ నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయం ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. కల్యాణం అనంతరం పరమేశ్వరునికి పార్వతి దేవిని అప్పగించే సమయంలో పార్వతి బంధువులకు భోజనం కార్యక్రమంలో తక్కువ చేశారని పార్వతి అలుగుతారు. పెద్దలు బుజ్జగించి పరమేశ్వరునితో పంపిస్తారు.



తన్నుల కోసం వేచి ఉన్న భక్తులు

తన్నుల కోసం ఎగబడ్డ భక్తులు

చిన్నహోతూరు గ్రామంలో వంశపారంపర్యంగా వస్తున్న తన్నుల కార్యక్రమానికి కుమారస్వామి ఆలయం నుంచి త్రిశూలం చేతబట్టి తలపై పాత్ర పెట్టుకొని అటు, ఇటు పరుగులు తీస్తూ భక్తులను తంతాడు. ఈ తన్నుల కోసం భక్తులు ఒకరినొకరు తోసుకుంటూ వెళ్లి తన్నించుకుంటారు.

వాడవాడలా గులాబీ రంగు



గులాబీమయమైన గ్రామం

సిద్ధ రామేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల ముందే గ్రామంలో ఐదు చోట్ల గుంతలు ఏర్పాటు చేస్తారు. ఈ గుంతల్లో నీరు నింపి గులాబీ రంగు కలిపి మేళతాళాలు, బిందెలతో తీసుకెళ్లి స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం ఆ బిందెల్లో ఉన్న రంగును చిన్న, పెద్ద, మహిళలు అని తేడా లేకుండా ఒకరిపై ఒకరు చల్లుకోవడంతో వాడవాడలా గులాబీ రంగు కనిపిస్తోంది. విగ్రహమూర్తులను పల్లకిలో అధిష్టించి నంది కోళ్ల సేవ, మేళతాళాలతో పురవీధులగుండా తిరిగి యథాస్థానానికి చేరుకోవడంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా సిఐ మస్తాన్ వలీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విశ్రాంత విఆర్ఒ వీరభద్ర గౌడ్, సర్పంచి హరికృష్ణ, ఎంపిటిసి మౌనిక, వైసిపి మండల కన్వీనర్ బసవరాజు, టిడిపి నాయకులు మధు, నెట్టప్ప పాల్గొన్నారు.

అంబేద్కర్ రాజ్యాంగమే దేశానికి దిక్సూచి

- ఘనంగా అంబేద్కర్ జయంతి, రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలు
- దళితుల భారీ ర్యాలీతో దద్దరిల్లిన ఎమ్మిగనూరు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవసహాయం, ఛైర్మన్ పరెగెల భాస్కర్, ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ ఛైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు జి.ఆనంద్ చైతన్య మాదిగ తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంత్యుత్సవ సభ, భారత రాజ్యాంగం వజ్రోత్సవ (75 ఏళ్ల) వేడుకలను వేలాది మందితో ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, టీచర్ ఆరెకంటి భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడారు. ముందుగా పట్టణంలోని ఎంబి చర్చి దగ్గర నుంచి సభా స్థలం వరకు దళిత, గిరిజన, బహుజనులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున డప్పులతో దరువు నిర్వహించారు. యువకుల చేత కర్రసాము విన్యాసాలు, కోలాటాలు, కర్నూలు నగరానికి చెందిన ప్రజానాట్యమండలి వారి నృత్యాలు, అంబేద్కర్ పాటలతో ఎమ్మిగనూరు దద్దరిల్లింది. గంటన్నరకు పైగా సాగిన ఈ ర్యాలీ ఓపెన్ టాప్ వాహనంపై దళిత నేతలు అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ, రాజ్యాంగ పుస్తక ప్రతిమతో కూడిన రాజ్యాంగాన్ని చదువుదాం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అంటూ నినాదం గల ఫ్లకార్డులను ప్రదర్శించారు. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అడుగడుగునా బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ర్యాలీ కొనసాగుతున్నంత సేపు పూల వర్షం కురిపించారు. సభ ప్రారంభానికి ముందు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తల సేమియా బాధిత పిల్లల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎందరో యువకులు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సభలో టీచర్ పి.మాదన్న ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్-రాజ్యాంగం అంశంపై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేశారు. దళిత నేతలంతా హక్కుల కోసం పోరాడతామని ఐక్యతా రాగాన్ని ప్రదర్శిస్తూ, సభలో చేతులెత్తి సంఘీభావం తెలిపారు. ఉత్సవ కమిటీ వైస్ ఛైర్మన్ బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య, మాల హుస్సేని, గంజహళ్లి మహదేవ్ మాదిగ, టీచర్ ఎరుకల కృష్ణ, ఎస్.రాజు, సోగనూరు ఆనందరావు, కనకవీడు రాజు, రోజా ఆర్ట్స్ హుస్సేని, బుడగ జంగం రుద్రాక్షల దస్తగిరి, కలుగొట్ల మాల రాజా రమేష్, సుమాల ఆంథోని, గుడికల్ స్వామిదాసు, కలుగొట్ల బుడగ జంగం రామరాజు, ఎరుకల శివ సూర్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం



విద్యార్థినికి భారత రాజ్యాంగం పుస్తకాన్ని అందిస్తున్న నాయకులు

ఆదర్శప్రాయుడు అంబేద్కర్

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ - ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

దేశంలోని ప్రతిఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆదర్శప్రాయుడని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ, సమీకృత బాలికల వసతి గృహంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చదువు ప్రాముఖ్యత, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల గురించి విద్యార్థినులకు వివరించారు. తహశీల్దార్ శివరాముడు, హెచ్‌డబ్ల్యుఇలు భారతీదేవి, సి.సిద్ధప్ప, నాగ మద్దమ్మ, కవిత, ఆర్ఐ ఖాసీం, విఆర్ఒ రాజశేఖర్ గౌడ్, మహేంద్ర ఉన్నా రు. అలాగే పట్టణంలోని శ్రీనివాస భవన్ వద్ద ఉన్న అంబేద్కర్ క్యాంస విగ్రహానికి పూలమాలలతో కెవిపిఎస్ నాయకులు నివాళులర్పించారు. కెవిపిఎస్ సీనియర్ నాయకులు ఈరన్న, గోపాల్ మాట్లాడారు. నాయకులు కృష్ణమూర్తి, లింగన్న, లక్ష్మన్న, తిప్పన్న, వెంకటేష్, వీరేష్, తిప్పన్న, శ్రీనివాసులు ఉన్నారు. అలాగే యుటిఎఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు నరసయ్య గౌడ్, గాదిలింగప్ప, ఆవుల బసప్ప, కృష్ణమూర్తి, ఫయాజ్ ఉన్నారు. అలాగే ఎస్‌టియు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళుర్పించి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎస్‌టియు రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీర చంద్ర యాదవ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రవి, భీమరాజు, నాయకులు కె.ప్రహ్లాద, బి.ఉరుకుందప్ప, రాజా సతీష్, జంబులయ్య, బి.మారయ్య, సి.వీరేష్, గంగ నాయక్, మనోహర్, నాగరాజు, నాగేంద్ర గౌడ్, వెంకటరామిరెడ్డి ఉన్నారు. అలాగే ఆదోని ఆర్‌టిసి డిపోలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు సక్రప్ప ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఆర్‌టిసి డిపో మెకానిక్ అసిస్టెంట్ మేనేజర్ వేణుగోపాల్, అధికారులు మల్లికార్జున హాజరయ్యారు. ఎన్ఎంయు కార్యదర్శి హరిబాబు, ఈయూ గౌరవాధ్యక్షులు లక్ష్మన్న, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు అజీమ్ ఖాన్ హాజరై మాట్లాడారు. ఉద్యోగులు జావీద్, హెడ్ గార్డ్ రామలింగప్ప, ఎస్‌డిఐ రామలింగ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు ఆరోగ్యప్ప, నాయకులు ఆంజనేయులు, వీరేష్, హనుమంతు, శ్రీహరి ఉన్నారు. **ఆలూరు**లోని అంబేద్కర్ సర్కిల్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కాగడాలతో నివాళులర్పించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, షాకీర్, రైతుసంఘం నాయకులు ఈరన్న, పరమేష్ గౌడ్, సిఐటియు నాయకులు ఈశ్వర్ గౌడ్, నాగరాజు, వీరేష్, విఠల్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్ పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే బి.విరుపాక్షి ఆధ్వర్యంలో ఆలూరు గెస్ట్ హౌస్ నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు శ్రీరాములు, బాష, మల్లికార్జున, భాస్కర్, వీరేష్, ఎల్లప్ప, వెంకటేష్, బాబు, జె.వీరేష్, నాగేంద్ర, వరుణ్ కుమార్, తిక్కస్వామి పాల్గొన్నారు. **చిప్పగిరి**లో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆలూరు కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ లక్ష్మీనారాయణ, స్థానిక సర్పంచి దాసరి గోవిందరాజులు, ఇఒఆర్‌డి బాలన్న, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ప్రమీల పూలమాల వేసి నివాళులర్పించారు. నేమకల్లు గ్రామంలో ఇఒఆర్‌డి బాలన్న, ప్రజా ప్రతినిధులు, సచివాలయ అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే రామదుర్గం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనను సర్పంచి రోహిణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆలూరు కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ లక్ష్మీనారాయణ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. **గోనెగండ్ల**లోని గంజిహళ్లి రోడ్డు నుంచి బస్టాండ్ వరకు కెవిపిఎస్, ఆటో వర్కర్స్, హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఆటోపై ఊరేగిస్తూ ర్యాలీ నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, గోనెగండ్ల సర్పంచి హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఆర్.బజారి, రామాంజినేయులు, మదీనా, లింగన్న, డప్పు సంఘం మండల అధ్యక్షులు మారేష్, ఆటో యూనియన్ (సిఐటియు) నాయకులు వేణు, బాబు, హనుమన్న, రాఘవేంద్ర, చిన్న, ఆది, నల్లారెడ్డి, రాజా, వీరేష్, వీరా, జీవన్, డప్పు కళాకారులు రంగన్న, చిన్న మునెప్ప, మద్దిలేటి, నరసన్న, కొండయ్య, మల్లికార్జున, హమాలీ యూనియన్ నాయకులు నడిపి నరసింహుడు, మారెప్ప, శంకర్, మునిస్వామి, నాగరాజు పాల్గొన్నారు. అలాగే టిడిపి కార్యాలయం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. టిడిపి మండల నాయకులు నజీర్ సాహెబ్, రామాంజనేయులు, బేతాళ బడేసా, తిరుపతయ్య నాయుడు, గాజులదిన్నె హనుమంతు, అచ్చుగట్ల హుస్సేన్, కృష్ణమనాయుడు, రంగస్వామి నాయుడు, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, మదిన సాహెబ్, గౌవుండా రహమతుల్లా, మిన్నెల్లా పాల్గొన్నారు. **ఆస్పరి** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, విఆర్‌ఒలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ హనుమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మహానంది, సొసైటీ మాజీ ఛైర్మన్ గోవర్ధన్, వైసిపి మండల కన్వీనర్ బసవరాజు, ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి సంజప్ప, జడ్‌పిటిసి దొరబాబు, సొసైటీ బ్యాంకు జిల్లా మాజీ డైరెక్టర్ రాఘవేంద్ర, టిడిపి మండల మాజీ కన్వీనర్ వెంకటేష్, నాయకులు ప్రకాష్, తిమ్మప్ప, సతీష్, నెట్టేకల్లు, రంగన్నలు స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **హోళగుంద** తహశీల్దార్ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సీనియర్ నాయకులు చిన్న హేట శేషగిరి, ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు సిహెచ్.నాగరాజు, హోళగుంద ఏరియా రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ వ్యవస్థాపకులు హెచ్.చలపతి, ఆంధ్రప్రదేశ్ దళిత సమైక్య మండల అధ్యక్షులు నల్ల మల్లేష్, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, భాస్కర్, హనుమంతు, మూర్తి, తోటప్ప, బుడగ జంగాల నాయకులు జంపన్న, రంగన్న పాల్గొన్నారు. **కోసిగి** మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కడేపాళ్యం నుంచి నడిమిపాలెం, సిద్ధప్పపాలెం మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అక్కడి నుంచి రైల్వే గేట్ దగ్గర ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాలు చేరుకొని భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ఉత్సవ కమిటీ అధ్యక్షులు కరెప్ప అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిఐ మంజునాథ్, ఎస్ఐ హనుమంత రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ కుమార్ హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్సవ కమిటీ కార్యదర్శి చింతకుంట సామ్యేల్, ట్రెజరర్ శ్రీరాములు, సభ్యులు దుర్గప్ప, దళిత సీనియర్ నాయకులు ఎస్.మాణిక్యరాజు, రాజు, సీనియర్ పాత్రికేయులు రామన్న, విజయ్ కుమార్, ఈరన్న, పాస్టర్ రామన్న, పల్లిపాడు లోకేష్, అగ్గి నరసయ్య, చింతకుంట నాగరాజు, శ్రీరాములు, మారెప్ప, అంజి, రాజు, ఎంపిటిసి రాజు దేవన్న, సల్మాన్ రాజు, నరసింహులు, నరసయ్య, వీరేష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లోని సుందరయ్య భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గోవిందు, నాయకులు బి.రాముడు, ఎ.సురేష్, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు ఎం.అబ్దుల్లా, కె.కృష్ణ, పి.రాజు, ఎస్.అజిత్, మోహిన్, రవికుమార్, తిమ్మప్ప పాల్గొన్నారు. అలాగే వైసిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైసిపి సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ, వీరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షులు వై.రుద్ర గౌడ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. టిడిపి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. యుటిఎఫ్, డిటిఎఫ్, సిపిఐ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. **కౌతాళం** మండలంలోని చూడి, బాపురం, కామవరం, ఎరిగేరి, వల్లూరు తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ జైభీమ్ నాయకులు అవతారం, పాల్ దినకరన్, జైపాల్, దళిత సమైక్య నాయకులు విజయ్ కుమార్, ప్రకాష్, తిమోతి, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆనంద్, ఆనంద రాజ్, కెవిపిఎస్ నాయకులు మల్లయ్య, చిన్న మారయ్య, టిడిపి నాయకులు వెంకటపతి రాజు, టిప్పు సుల్తాన్, రాజానందు, కాశీ విశ్వనాథ్, రాజబాబు, రహిమాన్ వేర్వేరుగా, వైసిపి నాయకులు సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి, మాజీ సర్పంచి అవతారం, ఉప సర్పంచి తిక్కయ్య, సీనియర్ నాయకులు సత్యప్ప స్వామి, బాష, రామకృష్ణ, సుబ్బరాజు, డాక్టర్ అప్పులు, రాజ అహ్మద్, ఉపేంద్ర, ఆవాజ్ నాయకులు ఖాజా హుస్సేన్, సయ్యద్ దూద్ బాష, తాహెర్, ముత్తు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.



ఆదోనిలో నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



హోళగుందలో...

పేదరిక నిర్మూలనకు కృషి

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని




మాట్లాడుతున్న మీనాక్షి నాయుడు




దేవనకొండలో


పేదలందరికీ 'సూపర్ సిక్స్' పేరుతో సంక్షేమ పథకాలు అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారని, ఆయనకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తెలిపారు. సోమవారం పట్టణంలోని సన ఫంక్షన్ హాలులో మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి స్థానిక నేతలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని తెలిపారు. కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, రామస్వామి, బాలస్వామి, జయరామ్, చిట్టి రాజు, అల్తాఫ్, గనేకల్ విరుపాక్షి ఉన్నారు. **దేవనకొండ**తో పాటు తెర్నేకల్ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప ఆధ్వర్యంలో దేవనకొండ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయ భవనంలో జడ్‌పిటిసి కిట్టు, ఎంపిడిఒ సూర్యనారాయణ, తెర్నేకల్ గ్రామంలో సర్పంచి అరుణ్ కుమార్, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె రోషన్న, జై భీమ్ యువజన సంఘం ప్రెసిడెంట్ ముంత ఏసేపు, వైస్ ప్రెసిడెంట్ మొగతాల్ ఫిలిప్, మాజీ వైస్ ప్రెసిడెంట్ సత్యరాజు, పాస్టర్ రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **నందవరం** మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. పూలచింత గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఎల్లప్ప అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. జనసేన నాయకులు చంద్ర, అంజి, ఇర్ఫాన్ పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలను వివిధ ప్రజాసంఘాలు, పార్టీల నాయకులు నిర్వహించారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.జయరాజు, ఎంఆర్‌పిఎస్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న మాదిగ, జిల్లా కార్యదర్శి రత్నం, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, జనసేన ఇన్‌ఛార్జీ వాల్మీకి లక్ష్మన్న మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. టిడిపి నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, సురేష్ నాయుడు, చావిడి వెంకటేష్, పట్టణ ఇన్‌ఛార్జీ బి.వరదరాజులు, నాయకులు అశోక్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి వెంకటేష్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఏబు, కయ్యూన్, సాల్మన్, రాజు, సుందర్ రాజు, కుమార్, అబ్రహాం, మారెప్ప, జక్కయ్య పాల్గొన్నారు. అలాగే ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జైభీమ్ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు వందల మందితో కోలాటాలు, డప్పు కళాకారుల వాయిద్యాలు, కర్రసాము, పల్టీలతో, ఆట పాటలతో, డిజె సౌండ్ సిస్టమ్‌తో రాఘవేంద్ర సర్కిల్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్‌కు నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ జయంతి వేడుకల్లో వైసిపి మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి, ఉపాధ్యక్షులు, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, మాజీ ఉప సర్పంచి గోర్కల్ కృష్ణస్వామి పాల్గొన్నారు.



మంత్రాలయంలో నివాళులర్పిస్తున్న టిడిపి, వైసిపి నాయకులు



నందవరంలో నివాళులర్పిస్తున్న నాయకులు



చిప్పగిరిలో



ఆదోని కెవిపిఎస్



ఆస్పరిలో



ఆలూరులో ప్రజాసంఘాలు



ఆలూరు ఎమ్మెల్యే



ఎమ్మిగనూరులో



గోనెగండ్లలో కెవిపిఎస్



కోసిగిలో సిఐ మంజునాథ్



కౌతాళంలో నివాళులర్పిస్తున్న వివిధ ప్రజాసంఘాలు, పార్టీల నాయకులు

మనువాద దోపిడిదారులను తరిమికొడదాం

- కెవిపిఎస్, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి దేశ ప్రజలను ఐక్యం చేసి అధర్మంగా పరిపాలన చేస్తూ, ధర్మం గురించి మాట్లాడే మతోన్మాదులను దేశం నుండి తరిమికొట్టాలని కెవిపిఎస్, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. కెవిపిఎస్ కర్నూలు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జొహరాపురంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తూ, 'రాజ్యాంగాన్ని కాపాడుకుందాం-మతసామరస్యాన్ని రక్షించుకుందాం' అంటూ నినాదాలు ఇస్తూ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి ఓల్డ్ సిటీ అధ్యక్షుడు ఆర్ రమణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా అవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు గౌస్ దేశాయ్, కెవిపిఎస్ మాజీ నాయకులు రాజశేఖర్, ఓల్డ్ సిటీ ఉపాధ్యక్షులు ఎం.విజయ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్ పాల్గొని మాట్లాడారు. దేశంలో మతోన్మాద పార్టీలు వచ్చినప్పటి నుండి దేశం, ధర్మం కోసం అని మెజార్టీ హిందువులను, మైనార్టీలను, బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు అప్పజెప్పుతున్నాయని, ధర్మం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. అధికార దాహంతో పని చేస్తున్న టిడిపి, జనసేన పార్టీలే కాకుండా ప్రతిపక్షంలో ఉన్న వైసిపి కూడా బిజెపి అడుగుజాడల్లో నడవడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. మైనార్టీ ఆస్తులను దోచుకునే విధంగా వక్ఫ్ చట్టాన్ని సవరిస్తూ చట్టాన్ని చేయడం భారత ధర్మాన్ని మోసం చేయడమేనని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా పరిపాలన చేస్తున్నట్టు నటిస్తూ, మనుధర్మాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు, మైమూద్, రంగస్వామి నాగరాజు, దాసు, మధు, మాసుమ్, విశ్వం, కృష్ణ, కెవిపిఎస్ జోహారాపురం నాయకులు మౌలాలి, రాజేష్, ఎర్రమల, మద్దిలేటి, ప్రవీణ్, రవి, ఎమ్మార్పిఎస్ నాయకులు వెంకటరాముడు, బాలరాజు, సామేలు, అంబేద్కర్ వాది రమేష్, రాము, లక్ష్మన్న, బహదూర్ అబ్దుల్లా ఇర్ఫాన్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



- కెవిపిఎస్, ప్రజాసంఘాల ప్రదర్శనలో మాట్లాడుతున్న గౌస్ దేశాయ్

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో : కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లాగ్రందాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఉప గ్రధపాలకురాలు వి.పెద్దక్క, సహాయ గ్రంధపాలకులు వజ్రాల గోవిందరెడ్డి, గ్రందపాలకులు యస్.భాష, పద్మావతమ్మ, నషీమాబీ, రేణుక, రికార్డు అసిస్టెంట్ బి.ఈశ్వరమ్మ, యన్.శ్రీనువాసులు, ఉమ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కర్నూలు మేయర్ క్యాంపు కార్యాలయంలో : కర్నూలు నగరంలోని గణేష్ నగర్‌లో ఉన్న మేయర్ క్యాంపు కార్యాలయంలో వైసిపి నేతలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, అయ్యాస్వామి, వెంకటస్వామి, లక్ష్మీపతి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో.. స్థానిక బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి ఎన్ రామరాజు, బిఎస్ఎన్ఎల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వి. భాస్కర్ రెడ్డి, బివి రమణ, చక్రపాణి, ఏ ప్రసాద్, అన్వర్ హుస్సేన్, మదనమోహన్, సోమన్న, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.


బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో


జిల్లా కేంద్ర గ్రంథాలయంలో

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

మతోన్మాదులను తరిమికొడదాం!

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సిపిఎం ఓల్డ్ సిటీ ఆఫీసులో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఓల్డ్‌సిటీ నాయకుడు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్, కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎండి షరీఫ్ మాట్లాడారు. భారత రాజ్యాంగం హిందూ ముస్లిం క్రిస్టియన్ సిక్కు జైన్ సర్వ మతాలు సామరస్యాన్ని కాపాడుతూ మానవ హక్కుల కోసం సామాజిక సమానత్వం కోసం సామాజిక అణిచివేత వ్యతిరేకంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పొరాడారని చెప్పారు. ప్రపంచ మేధావులలో ఆయన ఒకరుగా నిలిచారన్నారు. భారత రాజ్యాంగాన్ని ఇప్పుడున్న పాలకులు తూట్లు పొడుస్తున్నారన్నారను. పార్లమెంటులో డాక్టర్ అంబేద్కర్ పేరు పదేపదే ప్రస్తావించరాదని దేశ హోం మంత్రి అమిత్ షా మాట్లాడడం దుర్మార్గమన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా వక్ఫ్ చట్ట సవరణ చేసి వక్ఫ్ ఆస్తులను దోచేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలంతా ప్రైవేట్ పరం చేస్తున్నారు. భారత రాజ్యాంగం కాపాడాలంటే లౌకిక శక్తులంతా ఏకమై మత ఉన్మాదం ని పరిపాలిస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపిని తరిమికొట్టాలని అన్నారు. చాంద్ బాష, మూసా, మెహబూబ్ బాష, ఈశ్వర్ గిడ్డయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.



యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - కర్నూల్ కలెక్టరేట్

కర్నూల్ నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి, జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి యెహోషువ, జిల్లా కార్యదర్శి తిమ్మన్న, జిల్లా నాయకులు తదితరులు నివాళులర్పించారు. అంబేద్కర్ మహనీయులను స్మరించుకుని వారి అడుగుజా కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు జయరాజు, ఆయా మండలాల నాయకులు హనుమంతు, హనుమన్న, సోమన్న, సురేష్, ప్రసాద్, రాములు పాల్గొన్నారు.



మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

మంత్రి టి.జి భరత్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచన విధానానికి అనుగుణంగా పనిచేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లోని మౌర్య ఇన్‌లో కాన్ఫిడెరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్ (కోవె), ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సంయుక్త ఆధ్వర్యంలో పౌష్టిక్ పేరుతో చిరుధాన్యాలతో కేక్స్ , బిస్కట్స్ తయారీ పై జరిగిన మూడు నెలల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. మహిళలు మిల్లెట్స్‌తో తయారుచేసిన కేక్, పిజ్జా, ఇతర వంటకాలను మంత్రి పరిశీలించారు. అనంతరం శిక్షణ ముగించుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ మహిళలకు సొంతంగా ఆదాయం సంపాదించేందుకు మిల్లెట్స్‌తో వంటకాలు తయారుచేసేందుకు శిక్షణ ఇచ్చిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. మహిళలు సొంతంగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఏదైనా ప్రాజెక్టు తయారుచేసుకొని ముందుకొస్తే తమ ప్రభుత్వం తరుపున, తమ టిజివి సంస్థల తరుపున ప్రోత్సాహం అందిస్తామన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామికవాడలో ల్యాండ్ అందుబాటులో ఉందని.. డిపిఆర్ తయారుచేసి ఇస్తే ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ల్యాండ్ ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడాల్సిన అవసరం ఉందన్నారు. కర్నూలు నగరంలో చాలా మంది మహిళలు ఇప్పటికీ బీడీలు తయారుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. మిల్లెట్స్ వంటకాలను తయారుచేస్తూ సంపాదించేలా స్థానిక మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. మిల్లెట్స్ వంటకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ శిలాయ్ జాకీ, కోవె నేషనల్ డైరెక్టర్ సుమన్ కుమార్, కోవే ఇండియా నేషనల్ సెక్రటరీ అపర్ణ, జాయింట్ సెక్రెటరి రాధిక చౌదరి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కర్నూలు అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



శిక్షణ పొందుతున్న మహిళలతో మంత్రి టిజి.భరత్

ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు విద్యాలయాలు తోపాటు ప్రజాసంఘాల కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.

ఒకేషనల్ కళాశాలలో : కర్నూల్ నగరంలోని బి-క్యాంప్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ అధ్యక్షత నిర్వహించారు. ప్రాంతీయ తనిఖీ అధికారి గురువయ్య శెట్టి, గ్రామీణ సేవ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ పుష్ప కుమార్, నైస్ కంప్యూటర్ అధినేత రాయపాటి సాంబశివరావు బీసీ వెల్ఫేర్ వార్డెన్ బెన్నమ్మలు పాల్గొన్నారు


ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో : రాయలసీమ విశ్వ విద్యాలయంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ కన్వీనర్ రామకృష్ణ, ఇతర నాయకులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు,గణేష్, బాలాజీ, వెంకీ, వేణు, కళ్యాణ్, అమర్, ప్రశాంత్, మణికుమార్, గోపాల్, జోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టియు ఆధ్వర్యంలో : అంబేద్కర్ విగ్రహానికి ఎస్టియు జిల్లా అధ్యక్షులు యస్ గోకారి, ప్రధానదర్శి టి.కే జనార్ధన్, సీనియర్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్టియు నాయకులు పాల్గొన్నారు

ఓర్వకల్లు మండలంలో : ఓర్వకల్లు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీవో శ్రీనివాసులు, జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, ఈఓఆర్డి సుబ్బరాయుడు తదితరులు కలిసి నివాళులర్పించారు.

కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం. ఆధ్వర్యంలో : ఓర్వకల్ మండలం గుట్టపాడు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద కేవీపిఎస్ మండల కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి నిర్వహించారు. వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాము, లక్ష్మన్న, మధు, మురళీమోహన్‌లు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను రాయలసీమ మరియు క్లస్టర్ వర్సిటీల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. రాయలసీమ వర్సిటీలో పది అడుగుల అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.వెంకట బసవరావు, రిజిస్ట్రార్ డాక్టర్ బి. విజయ్ కుమార్ నాయుడుతో కలిసి భూమిపూజ నిర్వహించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని రూ పది లక్షల రూపాయలు వ్యయంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరగా విగ్రహ నిర్మాణ పనులు పూర్తి చేయాలని వర్సిటీ ఉన్నతాధికారులను ఆయన కోరారు. వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య పి.వి. సుందరానంద్, రీసర్చ్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య సి.విశ్వనాథరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఆర్. భరత్ కుమార్, వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ఒకేషనల్ కళాశాలలో అంబేద్కర్‌కు నివాళి



మైపర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని ఏ క్యాంపులో గల మైపర్ ఫార్మసీ కళాశాల నందు ఈరోజు అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని , ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడం ఎంతో అవసరమన్నారు. అంబేద్కర్ దేశానికి ఎంతో సేవ చేశారని, ఆయన కృషిని , త్యాగాలను, వివరించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీటికలోని అంశాన్ని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డాక్టర్ రాజ్ కుమార్, రఘువీర్, ఇతర అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.


మైపర్ కళాశాలలో అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పిస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ , ఎస్ ఐ తదితరులు

పలుకుదొడ్డిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలం పలుకుదొడ్డిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఘనంగా చేశారు. ఇందుకు విశిష్ట అతిథులుగా సి బెళగల్ తహసీల్దార్ పురుషోత్తం, ఎస్ఐ తిమ్మారెడ్డి, సర్పంచి నాగమ్మలు రిబ్బన్ కట్ చేసి పూలమాలలు వేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామ పెద్దలు పలువురు ఒక్కొక్కరిగా రాజ్యాంగ రచయిత దేశానికి సామాజిక భద్రతకు కృషి చేశారన్నారు. సామాజిక రుగ్మతలపైన పోరాటం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డయ్య గౌడ్, తిమ్మప్ప, చెన్నప్ప, మాజీ సర్పంచి వెంకటేష్, మార్కు తదితరులున్నారు.

మండలంలోని కొండాపురం, బురాన్‌దొడ్డి, సిబెళగల్ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న డిఎంహెచ్ఓ శాంతికళ

మహిళల హక్కుల కోసం అంబేద్కర్ పోరాటం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఓ డాక్టర్ పి. శాంతికళ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వమించారు. డాక్టర్ పి.శాంతికళ వారి కార్యాలయ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినమ్ర నివాళులు అర్పించారు. భారతీయ చరిత్రలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త , సంఘ సంస్కర్త, సామాజిక వివక్షను నిర్మూలించడానికి , మహిళలు హక్కుల కోసం పోరాడటానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఆయన జన్మదినాన్ని 'సమానత్వ దినోత్సవం' అని కూడా పిలుస్తారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోదక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద బాబు , పిఓ ఆర్ బి ఎస్‌కె. డాక్టర్ శైలేష్ కుమార్ , సంచార వాహన సేవల జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు, ఎస్ఓ హేమసుందరం , డెమో శ్రీనివాసులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చూపిన దారిలో పయణించాలి

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు పిలుపునిచ్చారు. కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరామ్ నగర్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు జరిగాయి. కెవిపిఎస్ వార్డు కార్యదర్శి పి. బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ నగర అధ్యక్షులు జి. ఏసు, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. నరసింహులు, వీధి పెద్దలు కె. బాల వెంకటేశ్వర్లు, వై. నల్లన్న, దళిత ఉద్యోగుల సంఘం నాయకులు కె. ఈశ్వరయ్య, ఆర్. శ్రీనివాసులు, కెవిపిఎస్ వార్డు అధ్యక్షులు వై. జాన్సన్, జి. ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ అంటరానితనం, అస్పృశ్యత, సమానత్వం, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ చేసిన పోరాటాన్ని కొనియాడారు. ప్రస్తుతం పాలిస్తున్న ప్రభుత్వాలు రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, రిజర్వేషన్లు అమలు చేయకుండా ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేస్తున్నాయని విమర్శించారు. ఉన్నత విద్యను పేదలకు దూరం చేస్తున్నారని, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ వారి 'విభజించి పాలించు' విధానాన్ని అనుసరిస్తూ మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెస్తున్నారని ఆరోపించారు. నూతన విద్యా విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలను మూసివేసి విద్యను దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్ సీట్లలో 50శాతం మేనేజ్‌మెంట్ కోటా ద్వారా పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని, పాత పద్ధతిలోనే రిజర్వేషన్ల ప్రకారం సీట్లు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక, విద్యా, హక్కుల పరిరక్షణ కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పి. నాగరాజు, ఆర్. రాజు, వై. నరసింహులు, బి. రామకష్ణ, ఎస్. సజ్మాత్ తదితరులు పాల్గొన్నారు.



కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

రాజ్యాంగ ఫలాల ప్రదాత అంబేద్కర్

ప్రజాశక్తి - పత్తికొండ

రాజ్యాంగ ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కొనియాడారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పత్తికొండలో అంబేద్కర్ కూడలిలో ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, ఎంపీపీ నారాయణ దాస్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమ్ము దీపిక, మండల కన్వీనర్, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను చెల్లింపులపై వర్తింపజేస్తున్న రాయితీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను బకాయిదారుల వడ్డీపై 50 శాతం రాయితీ, 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను ముందస్తు చెల్లింపులపై 5 శాతం పన్ను రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందని, వీటికి గడువు ఈ నెల 30 వరకు మాత్రమేనని వెల్లడించారు. పన్నులను నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రంతో పాటు, ప్రత్యేక కౌంటర్లలో సైతం చెల్లించవచ్చన్నారు. అలాగే పురమిత్ర యాప్, మీసేవ, ఆన్లైన్ కేంద్రంలో సైతం చెల్లించవచ్చన్నారు. పన్నుదారులు సత్వరమే పన్నులు చెల్లించి రాయితీలను పొందాలని, నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ క్రిస్టోఫర్, పాల్గొన్నారు.



టౌన్ మోడల్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆవిష్కరణ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ సి సుంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపి, జిల్లావృత్తి విద్యాశాఖ అధికారి పరమేశ్వర్ రెడ్డి , ఆర్ఐఓ గురువయ్య శెట్టి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు పాల్గొన్నారు. ఎంపి నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పి బెటాలియన్ డిఎస్పి మహబూబ్ బాషా, ఎపి ఎస్సి. వెల్ఫేర్ అసోసియేషన్ కర్నూల్ ప్రెసిడెంట్ విఎం. వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ డాక్టర్ నాయకల్లు సుంకన్న, ట్రెజరర్ సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్స్ లో మెరుగైన సౌకర్యాలు

ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

హాస్టల్స్ లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. మంగళవారం ఓర్వకల్లు మండల కేంద్రంలోని ఎస్సి సంక్షేమ హాస్టల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డితో పాటు నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షుడు , టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ ఆవిష్కరణ చేశారు. విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎంఇఓ ఓంకార్ యాదవ్ టిడిపి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, జిల్లా నాయకులు మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.


విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి